క్లుప్తంగా

ప్రచారంలో ఆకేపాటి సోదరి



ప్రచారం నిర్వహిస్తున్న ఆకేపాటి సోదరి ఆశ

రాజంపేట టౌన్ : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి విజయం కోసం ఆయన చెల్లెమ్మ ఆశ శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఈడిగపాళెంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. తొలుత వరసిద్ధి వినాయక స్వామి, సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆమె పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్లి జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆకేపాటి అమరనాథరెడ్డిని, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆకేపాటి నలభై సంవత్సరాలుగా స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలోనే కొనసాగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఈడిగపాళెంకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉప్పరపల్లెలో ఎన్నికల ప్రచారం



యువత కలిసి ప్రచారంలో మేరువ ప్రసాద్

సిద్దవటం : మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలోని సరస్వతీపురం, ఎస్టీ కాలనీ, సాయినగర్, ఉప్పరపల్లె గ్రామాల్లో శుక్రవారం మాజీ ఎంపీటీసీ, సీనియర్ వైఎస్‌ఆర్‌సీపీ నాయకుడు మేరువ ప్రసాద్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక కార్యకర్తలను వెంట పెట్టుకొని గడప గడపకు తిరుగుతూ కరపత్రాలను అందజేస్తూ వైఎస్‌ఆర్‌సీపీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిని, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతేగాకుండా నమూనా బ్యాలెట్ తీసుకొని 1వ నెంబర్‌లోనే ఫ్యాన్‌గుర్తు ఉంటుందని, ఫ్యాన్ బటన్ నొక్కాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

సంక్షేమ పాలనకు మద్దతివ్వండి



ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నేతలు

రైల్వేకోడూరు : త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్న అందిస్తున్న సంక్షేమ పాలన కొనసాగేలా చూసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, పంజం సందీప్‌రెడ్డిలు తెలియజేశారు. శుక్రవారం మండలంలోని అనంతరాజుపేట పంచాయతీలోని బీసీ కాలనీ, మిట్టమీదపల్లెలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కొరముట్ల శ్రీనివాసులను, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంజం విజయరంగారెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, ఆకేపాటి రంగారెడ్డి, జనార్దన్‌రాజు, బండారు మల్లి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి ఆకేపాటి



సోమశిల ముంపు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రాజంపేట : అందరికీ అందుబాటులో ఉండే నేత, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి అని వైఎస్సార్‌సీపీ కువైట్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు లక్ష్మీప్రసాద్‌యాదవ్ అన్నారు. శుక్రవారం సోమశిల ముంపు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమశిల ముంపు బాధితులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందన్నారు. లోకల్ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిని గెలిపించుకోవాలన్నారు. టీడీపీ అభ్యర్థి నాన్ లోకల్ అని, ఆయనది రాయచోటి అనేది ఓటర్లు గుర్తించుకోవాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికే రాజంపేట ఎమ్మెల్యే సీటు వైఎస్సార్‌సీపీ ఖాతాలో చేరిపోయిందన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ధాటికి తట్టుకోలేక టీడీపీ నేతలు చేతులెత్తేశారన్నారు.

అనాథ శవానికి దిక్కెవరు?

ఒంటిమిట్ట : మండల కేంద్రంలోని ఇండియా వన్ ఏటీఎం దగ్గర శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి సొమ్మసిల్లి మృతి చెందాడు. శవాన్ని దహనం చేసేదానికి ఎవరు ముందుకు రాలేదు. ఎవరైనా దాతలు ఈ గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు చేసి పుణ్యం కట్టుకోవాలని పలువురు కోరుతున్నారు.

సిద్దవటం..

ప్రగతికి మకుటం

- పల్లెల దశను మార్చేలా సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం
- ప్రజారోగ్యానికి ఇంటి వద్దనే వైద్య సేవలు
- సచివాలయాలతో గ్రామాల్లోనే ప్రజా సేవలు

సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటంలో రూ.6 కోట్లతో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (దవాఖానా)తో సిద్దవటం దశ మారింది. నాడు శిథిలావస్థలో ఉన్న సిద్దవటంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనం, అరకొరగా వైద్యులు ఉండేవారు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రూ.6 కోట్లతో 30 పడకల నూతన ఆసుపత్రి భవనంతోపాటు అత్యాధునిక పరికరాలు, నిరంతరం అందుబాటులో వైద్యులను ఏర్పాటు చేయడంతో కార్పొరేట్ స్థాయిలో సిద్దవటంలో వైద్య సేవలు అందడంతో రోగులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష, ఇంటింటికి వైద్య సేవలు అందిస్తూ ప్రజారోగ్యానికి పెద్దపీట వేయడంతో ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వంలో లేని విధంగా గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంతో పాటుగా ఇంటి వద్దకే వైద్య సేవలను అందించడం పట్ల మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావాలని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు. 2019లో రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 48 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి. మండలంలోని 10 గ్రామ సచివాలయాల్లో గ్రామ సచివాలయాల భవనాలు, విలేజ్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు, కడప బైపాస్ రోడ్డు నుంచి టక్కోలి బండికనుమ మీదుగా మాచుపల్లె పెన్నానది వరకు తారు రోడ్డు, 30 పడకల ఆసుపత్రి భవనం, నాడు - నేడు కింద పాఠశాలల అభివృద్ధి, తహసీల్దారు కార్యాలయం, గ్రంథాలయం వంటి అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.



సిద్దవటంలో ఏర్పాటైన 30 పడకల ఆసుపత్రి



రూపురేఖలు మారిన సిద్దవటం జెడ్పీహెచ్ఎస్

రూ.6 కోట్లతో కడప బైపాస్ నుంచి మాచుపల్లె వరకు రోడ్డు విస్తరణ

చాలా కాలంగా ఇరుకుగా ఉన్న రోడ్డును ప్రజలు రాకపోకలు సాగించడానికి రూ.16 కోట్లతో డబుల్ రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఈ రోడ్డు కడపలోని బైపాస్ నుంచి మాచుపల్లి పెన్నానది వరకు జరుగుతుండగా, ప్రస్తుతం పనులు టక్కోలి వరకు జరుగగా మాచపల్లె వరకు జరగాల్సిన పనులను పూర్తి చేయాల్సివుంది.

నాడు - నేడు ఓ బృహత్తర కార్యక్రమం

వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం నాడు - నేడు కార్యక్రమం. విద్యా వ్యవస్థను మార్చాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం అందించాలన్న ఉద్దేశంతో మండలంలోని 33 పాఠశాలలను రూ.3.50 కోట్లతో పాఠశాలల ఆధునీకరణ, నిర్మాణాంతోపాటు మౌలిక వసతులను ఏర్పాటు చేసి గ్రామీణులకు మెరుగైన విద్యను అందిస్తున్నారు. వీటితో పాటు ప్రజలకు గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో గ్రామీణ ప్రాంతాల్లో రూ.17.5 లక్షల నిధులతో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసింది. వైద్య సిబ్బంది అందుబాటులోకి తెచ్చి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు.



మాధవరం-2లోని డా. వైఎస్సార్ హెల్త్ క్లినిక్

ఆర్‌బీకేల ద్వారా రైతులకు సేవలు



పెద్దపల్లె పంచాయతీలోని రైతు భరోసా కేంద్రం

గ్రామీణ ప్రాంతాల రైతులు వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం సహకారం అందివాలనే లక్ష్యంతో ప్రతి సచివాలయ పరిధిలో రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. దాదాపు రూ. 22 లక్షలతో ఒక్కో రైతు భరోసా కేంద్రాలను నిర్మించారు. తద్వారా రైతులకు భూసార పరీక్షలు, పంట సాగుపై అవగాహన, ప్రభుత్వం ద్వారా సబ్సిడీతో ఎరువుల పంపిణీ వ్యవసాయంలో మెళకువలు, ప్రకృతి వ్యవసాయం చేసేందుకు సహాయ సహకారాలు అందిస్తోంది. అంతేగాకుండా ప్రభుత్వం ద్వారా రైతులకు సంబంధించి సంక్షేమ పథకాలను రైతులకు అందేలా చేస్తున్నారు.

తహసీల్దారు కార్యాలయం

సిద్దవటంలోని బ్రిటీష్ కాలం నాటి తహసీల్దారు కార్యాలయాన్ని రూ. 15 లక్షల నిధులతో ఆధునీకికరించారు. ఈ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సువిశాలంగా విధులు నిర్వహించేలా పనులు జరిపించారు. మ్యుటేషన్లు, 1బి, అడగల్, సర్టిఫికెట్లు ఈ కార్యాలయం ద్వారా ప్రజలు పొందుతున్నారు. అలానే గతంలో గ్రంథాలయం అద్దె భవనంలో ఉండేది, ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదు. వైఎస్‌ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తహసీల్దారు కార్యాలయం పక్కన రూ. 25 లక్షల నిధులతో అన్నీ సౌకర్యాలతో నూతన భవన నిర్మించారు. ఇక్కడ పోటీ పరీక్షలకు మెటీరియల్, వార్త ప్రతికలు, నవలలు, గ్రంథాలు, కావ్యాలు తదితర పుస్తకాలను పాఠకులకు అందుబాటులోకి తెచ్చారు.



తహసీల్దారు కార్యాలయ భవనం

సచివాలయాలతో ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం

మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వైఎస్ ఆర్‌సీపీ ప్రభుత్వం సాకారం చేసి చూపించింది. ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలకు గ్రామాల్లోనే పరిష్కారం అయ్యేలా సచివాలయాలను గ్రామాల్లోనే ఏర్పాటు చేసింది. ఒక్కొక్క సచివాలయాన్ని రూ. 40 లక్షల నిధులతో నిర్మించి సిబ్బందిని అందుబాటులోకి తెచ్చింది.



మాధవరం - 2 గ్రామ సచివాలయ భవనం

ఈవీఎంలపై అవగాహన తప్పనిసరి



ఆర్‌ఓ మోహనరావు

రాజంపేట : పీఓ, ఏపీఓలకు ఈవీఎంలపై అవగాహన తప్పనిసరి అని రాజంపేట రిటర్నింగ్ అధికారి టి.మోహనరావు అన్నారు. ఎన్నికల సిబ్బంది, ఎన్నికల విధులు తదితర అంశాలపై అన్నమాచార్య యూనవర్సిటీలోని బీఈడీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం కమీషన్‌లో సెక్టోరియల్ అధికారులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. పోలింగ్ రోజున సాంకేతికపరంగా సమస్యలు ఉత్పన్నమయితే ఏ విధంగా పరిష్కరించుకోవాలన్నది తెలియజేస్తున్నామన్నారు. పోలింగ్ సమయంలో ఈవీఎంల పనితీరు ఏ విధంగా ఉంటుందో వివరించినట్లు తెలియజేశారు. ఈవీఎం, వీవీ ప్యాట్, కంట్రోల్ యూనిట్ పనితీరును పీఓ, ఏపీఓలకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చామన్నారు. అలాగే పోలింగ్ బూత్‌లో ఎన్నికల నియామవళిని ఏ విధంగా అనుసరించాలో తెలియజేస్తామన్నారు. సమావేశంలో ఏఆర్‌ఓ ఇన్నయనథన్, రెవెన్యూ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం



ఇంటింటి ప్రచారంలో ఎంపీ మేడా రఘునాథరెడ్డి

ఇంటింటి ఎన్నికల ప్రచారంలో రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి

ఒంటిమిట్ట : ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని మంటపంపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఆయన పెన్నా సిమెంట్ అధినేత పి.వేణుగోపాల్‌రెడ్డి, ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, రైల్వేకోడూరు ఎన్నికల పరిశీలకులు పీసీ యోగీశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మంచి పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని కోరారు. మంచి జరిగితేనే నాకు ఓటు వేయండి అని అడిగిన దేశంలోనే ఏకైక నాయకుడు వైఎస్ జగన్ అని కొనియాడారు. మరింత అభివృద్ధి సాధించాలంటే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి అమరన్నకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలను రాజ్యసభ సభ్యులు రఘునాథరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ గురప్ప, గడ్డం నాగేశ్వర్‌రెడ్డి, గడ్డం సుబ్బారెడ్డి, డమకర్ రెడ్డి, పొన్న సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, మల్ రెడ్డి, ఎ.ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ దొడ్డి నారాయణ, రాజన్న, శివన్న, కుటయ్య, పోలి నరసింహారెడ్డి, నల్లగుండు సుబ్బారెడ్డి, ముమ్మడి మదన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడిడ, శంకర్ రెడ్డి, బ్యాంకు శివారెడ్డి, మెకానిక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు ఓటు వేయండి



ఓబులవారిపల్లె: ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కొరముట్ల, సాయికిషోర్ రెడ్డిలు



చిట్వేలి: సంక్షేమం, అభివృద్ధిని మహిళలకు వివరిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

ఓబులవారిపల్లె : రాష్ట్రంలో ఐదు సంవత్సరాల సంక్షేమ పాలన గడిచిందని, మరలా అదే పాలన కొనసాగాలంటే మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కోరారు. శుక్రవారం చిన్నఓరంపాడు దిగువపల్లె, బెస్తపల్లె తదితర గ్రామాలలో ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని, చంద్రబాబునాయుడు పొరపాటున అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోయి రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అవుతుందన్నారు. కార్యక్రమంలో సింగల్‌విండో అధ్యక్షులు టంగుటూరు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సీడీ నాగేంద్ర, సర్పంచ్ ముక్కా రమేష్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు జయపాల్‌రెడ్డి, దుర్గాప్రసాద్, అమృతాల విజయ్ కుమార్, నరసింహ, సీనియర్ నాయకులు ముక్కా వెంకటసుబ్బారెడ్డి, ముక్కా శ్రీకాంత్ రెడ్డి, ఎస్వీ వెంకటసుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ కె.మధుసూదన్ రెడ్డి, చింతు రెడ్డయ్యరెడ్డి, ఎస్వీ మండల కన్వీనర్ బీఆర్ ప్రేమ్, స్థానిక నాయకులు వంకన దుర్గారెడ్డి, సింధు దుర్గారెడ్డి, గంగిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుపై ఓట్లు వేయండి

చిట్వేలి : వైఎస్సార్‌సీపీ ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రజలను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం మైలపల్లి పంచాయతీలోని గ్రామాల్లో ఆయన వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు బ్యాలెట్ నమూనా పత్రాన్ని చూపించి ఎంపీ అభ్యర్థికి సీరియల్ నెం-1, ఎమ్మెల్యే అభ్యర్థి కూడా సీరియల్ నెం-1లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎల్‌వీ మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమనవర్మ, కార్పొరేషన్ డైరెక్టర్లు మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, గంగాధర్, వేదవ్యాస్, విక్రంరాజు, ఎంపీపీ చంద్ర, సర్పంచ్‌లు రాజమ్మ, బాలు, ఎన్‌ఆర్‌ఐలు గోపినాథ్, శ్రీనివాసులు రెడ్డి, కనకరాజు, ఈశ్వరరాజు, దేవరాజు, మల్లీశ్వరి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల తనిఖీ

రైల్వేకోడూరు అర్బన్ : పలు ప్రాంతాల్లోని మద్యం దుకాణాలపై జిల్లా ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్ నోడల్ అధికారి చంద్రనాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరు, వైకోట, నాగవరం తదితర ప్రాంతాలలోని ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం దుకాణాలను నడపాలన్నారు. నిబంధనలకు పాటించకుంటే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో డీటీ జయసింహ, ఎక్సైజ్ ఎస్ఐ రామకృష్ణ శాస్త్రి, గాయత్రి, హేమంత్ కుమార్, సుధాకర్, విజయ్, రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపులో భాగస్వాములమవుతాం

ఆత్మీయ సమావేశంలో క్రైస్తవ సంఘ నాయకులు



ఎంపీపీ మేడాను సత్కరిస్తున్న క్రైస్తవ సేవకులు

నందలూరు(రాజంపేట) : క్రైస్తవ సంఘ నాయకులతో ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆత్మీయ సమావేశాన్ని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీలోని జేసీఎస్ కన్వీనర్, మండల కో-ఆప్షన్ సభ్యుడు కరిముల్లాఖాన్ స్వగృహంలో నిర్వహించారు. ముందుగా సంఘ పెద్దలు ఎంపీపీ మేడాను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘ నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రైస్తవ సేవకులను గుర్తించి నెలకు రూ. 5వేలు గౌరవవేతనం ఇస్తున్నారన్నారు. క్రైస్తవుల ఆత్మీయ అభిమానాన్ని గుర్తించిన ఏకైక వ్యక్తి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. అలాగే మండలంలో క్రైస్తవులకు స్మశాన వాటికను ఎంపీపీ మంజూరు చేయించారని తెలిపారు. క్రైస్తవ సంఘ నేతలు, క్రైస్తవులు రాబోయే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి వారి విజయంలో భాగస్వాములు అవుతామని హామీ ఇచ్చారు. ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నేతలు కుమార్, సీమోల్, భాస్కర్, సుధాకర్ బాబు, బర్నబాస్, డేవిడ్, కిరణ్, సాల్మన్, మండల మైనార్టీ కన్వీనర్ మన్సూర్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ఊసరవెల్లి చంద్రబాబు

- జనం చెవులో పూలు పెట్టేలా చంద్రబాబు ప్రసంగాలు
- చెప్పేది చేసే సీఎం వైఎస్ జగన్ వెంటే రాష్ట్ర ప్రజానీకం



ప్రజలకు అభివాదం చేస్తున్న ఆకేపాటి అమరనాథరెడ్డి

సుండుపల్లె(రాజంపేట) : టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ ఊసరవెల్లి అని రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి అన్నారు. శుక్రవారం సుండుపల్లె మండలం మాచిరెడ్డి గారిపల్లెలో విస్తృతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో రావడానికి ఎన్ని అబద్ధాలు అయినా చెబుతారన్నారు. జనం పట్టపగలే మాటలతో మోసం చేసేందుకు బాబు ప్రసంగాలు కొనసాగుతున్నాయన్నారు. ఆయన నిర్వహించే ఎన్నికల సభలు జనంలో అభాసుపాలవతున్నాయన్నారు. సాధ్యం కాని హామీలు ఎన్నికల సభలో గుప్పిస్తున్నారని వాటిని జనం నమ్మడం లేదన్నారు. సీఎం వైఎస్ జగన్ చేసేదే చెబుతారన్నారు. గత ఎన్నికలలో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను వందశాతం అమలుచేశారన్నారు. చెప్పేదిచేసే సీఎం వైఎస్ జగన్ అని జనం నమ్ముతున్నారన్నారు. ఈ ఎన్నికల్లో సీఎం జగన్‌కు వెన్నంటే ఉంటారన్నారు. రెండవసారి ముఖ్యమంత్రి చేయాలని జనం ఎదురుచూస్తున్నారన్నారు. ఎంపీ పీవీ మిథున్‌రెడ్డిని, తనను అత్యధిక మెజార్టీతో గెలించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయన వెంట యర్రపురెడ్డి అజంతమ్మ, అజయ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాజమ్మ, జెడ్పీటీసీ ఇస్మాయిల్, మండల పార్టీ కన్వీనరు రామస్వామిరెడ్డి, మధుసూదనరెడ్డి, ఆరంరెడ్డి, సర్పంచ్ సరోజ, ముదుగు బాబురెడ్డి, భానుప్రకాశ్ రెడ్డిలు పాల్గొన్నారు.

నేడు ఎంపీ, ఎమ్మెల్యేల పర్యటన

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండలంలోని కొండూరుకు నేడు శనివారం ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు రానున్నట్లు శుక్రవారం రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మతో చర్చల అనంతరం గట్టువారిపల్లె నుంచి వెలకచర్ల గ్రామం వరకు ప్రచారంలో పాల్గొంటారన్నారు.

ఓబులవారిపల్లెలో..

ఓబులవారిపల్లె : నేడు శనివారం మండల కేంద్రంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్లలు ప్రచారంలో పాల్గొంటారని సాయికిషోర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు అండగా నిలవండి



ఇంటింటి ప్రచారంలో భూమన శివశంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

నందలూరు(రాజంపేట) : సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రావాలని, అందుకు అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, వేయించి గెలిపించాలని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సోదరుడు భూమన శివశంకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీలోని పలు వీధులలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తూ కరపత్రాలను పంచారు. పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డికి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. జెడ్పీటీసీ జీవీ సుబ్బారెడ్డి, పల్లె మాధవి, గొబ్బిళ్ల త్రినాథ్, వైస్ ఎంపీపీ అనుదీప్, జయసింహ, ఏ.హరిబాబు, పి.గ్రీష్మంత్ రెడ్డి, ఏ.మధుయాదవ్, గుణ యాదవ్, బేల్దారి నరేంద్ర, బి.వెంకటరమణ, వి.శ్యామ్‌రాజ్, పి.శంకర్, జి.గోపాల్‌రెడ్డి, కామాక్షి, వార్డు మెంబర్లు సోమరాజశేఖర్, ముమ్మడిశెట్టి సుధాకర్, అబ్దుల్ రఫీ, మహిళా నాయకురాళ్లు వాణి, లక్ష్మీదేవి, శివకుమారి, దేవి, నాగరాణి, అమ్మి, మౌనిక, పద్మ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎన్నికల నిర్వహణపై శిక్షణ

రాయచోటి టౌన్ : రాయచోటి నియోజక వర్గ పరిధిలోని ఎన్నికల అధికారికి ఎన్నికల నిర్వహణపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి యు.రంగాస్వామి (ఆర్‌డీవో)ఒక రోజు శిక్షణ నిర్వహించారు. శుక్రవారం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో అన్నమయ్య జిల్లా 128 పరిధిలోని పీవోలు, ఏపీవోలు, సెక్టోరల్ అధికారులతో పాటు ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు.

తాగునీటి సమస్య రాకూడదు

రామాపురం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ ప్రభాకర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తాగునీటి సమస్య గురించి చర్చించారు. ఎంపీడీఓ ప్రభాకర్ మాట్లాడుతూ తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీపీ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపీపీ రవిశంకర్‌రెడ్డి, జెడ్పీటీసీ మాసన వెంకటరమణ, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ ఫ్రమ్ హోం

గుర్రంకొండ : ఎన్నికల్లో మొదటిసారిగా ఓట్ ఫ్రమ్ హోం ప్రక్రియకు ఎన్నికల అధికారులు శ్రీకారం చుట్టారు. 85 సంవత్సరాలు వయస్సు దాటి నడవలేని స్థితిలో ఉన్న సీనియర్ సిటిజన్స్, దీర్ఘకాలిక రోగులు తమ ఓటును సద్వినియోగం చేసుకోవడం కోసం ఎన్నికల అధికారులు ఈ సారి కొత్తగా ఇంటి వద్దనే వారికి తమ ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు. మండలంలో 23 మందికి ఇలా ఓటు హక్కును వినియోగించుకన్నారు. అధికారులు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటి వద్దకే వెళ్లి ఓటు హక్కును వేయించారు.

చిన్నమండెం.. అభివృద్ధి పథం

- మారిన గ్రామీణ రహదారుల రూపురేఖలు
- సచివాలయ వ్యవస్థతో ప్రజలకు చేరువైన సేవలు


రూ.279 కోట్లతో నిర్మించిన శ్రీనివాసపురం రిజర్వాయర్


మల్లూరులోని విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం

చిన్నమండెం : రాయచోటి నియోజకవర్గంలోని చిన్నమండెం మండలంలో ఐదేళ్లలో అభివృద్ధి పరుగులు తీసింది. ప్రభుత్వ పనితీరుతో గ్రామాల ముఖచిత్రాలు మారిపోయాయి. గ్రామ సచివాలయాలు ఏర్పాటుతో ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు అందుతున్నాయి.

ఆలయాల నిర్మాణాలు

మండల పరిధిలోని పలు పురాతన ఆలయాల రూపురేఖలు మారిపోయాయి. శ్రీ మండెం లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి సంబంధించి రూ.1.25 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయగా మల్లూరమ్మ ఆలయానికి రూ.1 కోటి, కొత్తపల్లెలోని రామాలయానికి రూ.35 లక్షల నిధులు మంజూరయ్యాయి. పనులు శరవేగంగా సాగుతున్నాయి.

రహదారుల అభివృద్ధి

గ్రామీణ రహదారుల రూపురేఖలు మారిపోయాయి. మండల వ్యాప్తంగా గ్రామీణ రహదారులకు మోక్షం లభించింది. గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో భాగంగా తారురోడ్ల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టింది.

సాగునీటి వసతి

మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయతీలో శ్రీనివాసపురం రిజర్వాయర్ నిర్మించారు. ఈ రిజర్వాయర్‌కు రూ.279 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేయగా 28 వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నారు. దీంతో దిగువ ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల చెంతకే పాలన

ప్రభుత్వం గ్రామ సచివాలయాల వ్యవస్థను ప్రవేశపెట్టింది. గతంలో పనుల నిమిత్తం మండల కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. కానీ సచివాలయాల రాకతో గ్రామంలోనే సమస్యలు పరిష్కారమవుతున్నాయి. మండల వ్యాప్తంగా 11 సచివాలయాల భవనాలు నిర్మించారు. ఒక్కో సచివాలయానికి రూ.43.60 కోట్లు ఖర్చు పెట్టగా మొత్తం రూ.479.60 కోట్లతో గ్రామ సచివాలయాల రూపురేఖలు మారిపోయాయి.

ఆర్‌బీకేలు.. రైతు నేస్తాలు

అన్నదాతలకు రైతు భరోసా కేంద్రాలు(ఆర్‌బీకేలు) నేస్తాలుగా మారాయి. క్రిమిసంహారకాలు, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనులకు సంబంధించి ట్రాక్టర్లు, పంట నూర్పిడి పరికరాలు మొదలైనవి ప్రభుత్వం రాయితీ ధరకు అందిస్తూ రైతుల పెట్టుబడి భారాన్ని తగ్గిస్తున్నాయి. మండల వ్యాప్తంగా రూ.263.34 కోట్లతో 11 ఆర్‌బీకేలు సేవలను అందిస్తున్నాయి.

ప్రజారోగ్యమే లక్ష్యం

ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేసింది. గతంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్యసేవలు పొందేవారు. అయితే ప్రభుత్వం విలేజ్ క్లినిక్‌ల నిర్మాణం చేపట్టి గ్రామాల్లోనే మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చింది. మండల వ్యాప్తంగా 8 విలేజ్ క్లినిక్‌ల నిర్మాణాలను రూ.166.4 కోట్లతో పూర్తి చేశారు.

మారిన బడుల రూపురేఖలు

విద్యా విధానంలో నాడు–నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయి. అదే విధంగా మన బడి, నాడు–నేడు ద్వారా ప్రభుత్వ బడులను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేశారు. డిజిటల్ విద్యను చేరువ చేసి స్మార్ట్ టీవీల్లో ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్(ఐఎఫ్‌పి) ద్వారా బోధన చేపట్టారు. బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లను పంపిణీ చేశారు. పాఠశాలల్లో గాలి, వెలుతురు వచ్చేలా ఆరోగ్యకర వాతావరణం ఉండటంతో ఉత్తమ బోధన కొనసాగింది. వచ్చే ఏడాది నుంచి ఐబీ సిలబస్‌లో విద్యార్థులకు బోధన అందించనున్నారు.


చిన్నమండెంలోని రైతు భరోసా కేంద్రం


కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మారిన బాలికల హైస్కూల్ భవన నిర్మాణం


సర్వాంగ సుందరంగా మారిన నగిరిపాలెం రోడ్డు


రూ.35 లక్షలతో నిర్మాణం పూర్తైన కొత్తపల్లె శ్రీరామాలయం


శ్రీమండెం లక్ష్మీ నరసింహస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులు జరుగుతున్న దృశ్యం


రూ. కోటితో అభివృద్ధి పనుల్లో శ్రీ మల్లూరమ్మ ఆలయం


మండల కేంద్రంలో గ్రామ సచివాలయం-1 భవనం

సంక్షేమ పథకాలే విజయాన్ని చేకూరిస్తాయి

చిన్నమండెం : మండలంలోని చాకిబండ పురవీధులు జగనన్న నినాదంతో గర్జించాయి. శుక్రవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియాఖానం, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాథరెడ్డి, కంచంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సాయిపీర్, వెంకట్రామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, షకీల్ తదితరులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు హారతులు పట్టారు. నాలుగు రోడ్ల చావిడి వద్ద క్రేన్‌తో ఏర్పాటు చేసిన గజమాల చాకిబండ వాసుల అభిమానానికి నిదర్శనమైంది. చాకిబండ పంచాయతీలోని గ్రామాల్లో జనం ఇంటి ముంగిటకు వచ్చిన శ్రీకాంత్‌రెడ్డికి మీ విజయంలో ముందుంటామని తెలియపరిచారు. కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, రంగారెడ్డి, బాబురెడ్డి, సర్పంచ్ జమీలాబేగం, శ్రీరాములు, చుక్కా అంజనప్ప, జిన్నా షరీఫ్, ఇర్ఫాన్, మహమ్మద్, నూర్, ఉమర్, శివ, నాగభూషణ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామాంజులురెడ్డి, చిన్ననాగిరెడ్డి, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి శ్రీకాంత్ రెడ్డిని గెలిపించాలి

లక్కిరెడ్డిపల్లి: రాయచోటి అభివృద్ధిని చూసి శ్రీకాంత్ రెడ్డిని గెలిపించాలంటూ...నిన్న జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలే వైఎస్సార్ సీపీ విజయానికి నాంది అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సోదరుడు సుదీప్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కస్తూరిరాజుగారిపల్లె గ్రామంలోని పల్లెల్లో ఎంపీటీసీ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ సిద్దక రామచంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్‌లు రమణయ్య, సిద్దక నాగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుబ్బమ్మ, జగన్ మోహన రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయభాస్కర్ రెడ్డి, శివారెడ్డి, రామ్మోహన్ శెట్టి, శ్రీనివాసులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి రాయచోటి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డిని, రాజంపేట ఎంపీవైఎస్సార్ సీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎర్రంరెడ్డి, లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ శంకర్ నాయుడు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

రామాపురం : జగన్ సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థులకు విజయాన్ని చేకూరుస్తాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిట్లూరు పంచాయతీ లోని గ్రామాలలో శుక్రవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ పార్టీ అభ్యర్థులు శ్రీకాంత్‌రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపంచాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిక : గువ్వలచెరువులోని మాజీ ఎంపీటీసీ ఎర్రనాగి నడిపి ఓబులేసు , ఎంపీపీ గడికోట జనార్దన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి


ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి

జగనన్న పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి

రాయచోటి అర్బన్ : సీఎం జగనన్న పాలనతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమయ్యాయని ఎమ్మెల్యే సతీమణి శివలలిత అన్నారు. శుక్రవారం ఆమె రాయచోటి రూరల్ మండలం చెన్నముక్కపల్లె గ్రామంలో ఏపీఐఐసీ సభ్యుడు రాయవరం శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ రాయవరం మమత, జడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఆమె ఫ్యాను గుర్తుకు ఓట్లువేసి గెలిపించాలంటూ ప్రజలను అభ్యర్థించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పరిపాలనను సాగిస్తున్న జగనన్నను గెలిపించడం ద్వారా మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామంటూ ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచారంలో ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు మురికినాటి వెంకట్రామిరెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ కాలేసావలీ, వార్డు సభ్యులు జిలానీబాషా, దూళ్ళవారిపల్లె వెంకట్రామయ్య, స్వామి, పవన్, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చెన్నముక్కపల్లెలో ఫ్యానుగుర్తుకు ఓటువేయాలంటూ ఓటరును అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సతీమణి శివలలిత

సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ అస్త్రాలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


కొత్తగజ్జలవారిపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ ఇక్బాల్ అహ్మద్


ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే జి.వి.శ్రీనాథరెడ్డి, పెద్దిరెడ్డి హర్షిత్‌రెడ్డి

కేవీపల్లె : ఈ సార్వత్రిక ఎన్నికల యుద్ధంలో సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ అస్త్రాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నూతనకాల్వ, జిల్లేళ్ళమంద, సొరకాయలపేట గ్రామ పంచాయతీల వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలకు మంచి చేసిన మనకు ఓట్లు అడిగే అర్హత ఉందన్నారు. అదే పదేళ్లుగా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆయన సోదరుడు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిలకు ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నారు. నల్లారి సోదరులు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఇటువచ్చి అటు వెలుతారని విమర్శించారు. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మూడేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉండగానే వేల కొట్లు అక్రమంగా కూడగట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల కోసం ఇక్కడికొచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డి తన పబ్బం గడపడానికి పెద్దిరెడ్డి కుటుంబంపై లేనిపోని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఎల్లప్పుడూ ప్రజాసేవకు అంకితమయ్యారన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు గ్రామ వలంటీర్ల ద్వారా ఇంటి వద్దనే పింఛన్ పొందేవారన్నారు. నేడు టీడీపీ నిర్వాకంతో పింఛన్ కోసం మండుటెండలో పడిగాపులు కాయాల్సి వస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యూత్ కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, నాయకులు కోర్టు సుబ్బారెడ్డి, రాస్ మల్లికార్జునరెడ్డి, సి.కె.యర్రమరెడ్డి, లిఫ్ట్ సురేంద్ర రెడ్డి, జయరామచంద్రయ్య, ప్రభాకర్‌రెడ్డి, రత్నాకర్ రెడ్డి, అమ్ములు, రవికుమార్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, సిద్దయ్య, ఆంజినేయులు, పాత్తపు సతీష్‌రెడ్డి, యర్రమరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, అస్లాం, నాగసిద్దారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, రమణారెడ్డిలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల సంక్షేమం

కలికిరి : వైఎస్సార్‌సీపీ గెలుపుతోనే రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ అన్నారు. మండలంలోని మర్రికుంటపల్లి గ్రామం కొత్తగజ్జలవారిపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీకి ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని, ముస్లిం మైనార్టీలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కుల, మత, వర్గాలకతీతంగా అందరికి మంచి జరిగిందన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్‌రెడ్డి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో అఫూమొహిద్దీన్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు శివాజీ, నాయకులు వెంకటరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మాసూం రఫీ, ఎంఐ హనీఫ్, సాయిశరణ్‌రెడ్డి, అజయ్, జహీద్, రఫీ, ఉస్మాన్, రియాజ్‌అహ్మద్, బావాజాన్, షాహీర్ తదితరులు పాల్గొన్నారు.

మరింత అభివృద్ధికోసం జగనన్నను గెలిపించండి

పీలేరు : రాష్ట్రంలో మరింత అభివృద్ధిని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే జి.వి.శ్రీనాథరెడ్డి, పెద్దిరెడ్డి హర్షిత్‌రెడ్డి (అయ్యప్ప) అన్నారు. శుక్రవారం జేకేనగర్, కొండారెడ్డిక్రాస్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరులో జరిగిన అభివృద్ధిని చూసి ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో జీనత్ షఫీ, హుమయూన్, మల్లికార్జున, షాజహాన్, స్టాంపుల మస్తాన్, జావిద్, దేవేంద్ర, సఫూరా, హబీబ్, రెడ్డిబాషా పాల్గొన్నారు.

వంచన చేయడమే చంద్రబాబు నైజం

వాల్మీకిపురం : పేదలకు మంచి చేయడం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమైతే, ప్రజల్ని వంచన చేయడం చంద్రబాబు నైజమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయికృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని విఠలంలో ఆయన కరపత్రాలను పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారుడు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పట్టణంలోని తోటవీధిలో సర్పంచ్ గంగులమ్మ, ఉపసర్పంచ్ కేశవరెడ్డి ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్వేత, నాయకులు సురేష్‌కుమార్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకటస్వామి, అశోక్‌కుమార్‌రెడ్డి, రఘు, రాయుడు, నీళ్ల భాస్కర్, శ్రీధర్‌రాయల్, సుధాకర్, చలపతి, ఖాదరి, పులిబ్రదర్స్, నరసింహులు, రంజిత్, శివారెడ్డి, శ్యామ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలి

పీలేరురూరల్ : ఈ నెల 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పీలేరు, కేవీపల్లె మండలాల ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కాకులారంపల్లె పంచాయతీ పెద్దగాండ్లపల్లె, చిన్నగాండ్లపల్లె, తుమ్మలోలపల్లె, కొత్తపల్లె, బందారువాండ్లపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను రెండో సారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, పార్టీ నాయకులు నిరంజన్‌రెడ్డి, శ్యాంప్రసాద్ రెడ్డి, మోహన్‌రెడ్డి, భరత్‌భూషణ్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విఠలంలో ఓట్లు అభ్యర్థిస్తున్న చింతల సాయికృష్ణారెడ్డి


ఎన్నికల ప్రచారంలో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి